న్యూస్‌రీల్

పశువైద్యశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న అశోక్‌యాదవ్

భీమారం: రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లోని పశువైద్యశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్‌యాదవ్ మంగళవారం పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చన్న, తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లక్సెట్టిపేట: లక్సెట్టిపేట గురుకుల విద్యార్థిని డీ.అనూష జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలో గత నెల 27 నుంచి 30 వరకు నిర్వహించిన పోటీల్లో అనూష జాతీయస్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, పీడీ మల్లిక అభినందించారు.

టీఎన్జీవోస్ కార్యాలయానికి గది కేటాయించాలి



వినతిపత్రం ఇస్తున్న టీఎన్జీవోస్ సభ్యులు

మంచిర్యాలటౌన్: జిల్లాలో నూతనంగా ప్రారంభించనున్న సమీకృత కలెక్టరేట్ భవనాల సముదాయంలో టీఎన్జీవోస్ కార్యాలయానికి గది కేటాయించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ భారతి హోళ్లీకేరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, టీఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు పొన్న మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కెజియా రాణి, సంయుక్త కార్యదర్శి సునిత, వెంకటకృష్ణ, సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుమన్

రామకృష్ణాపూర్: మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 44వ జూనియర్ బాయ్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్లను మంగళవారం ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ హైదారాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హ్యాండ్ బాల్ జిల్లా కార్యదర్శి కనపర్తి రమేశ్, కోచ్ దీపక్‌ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాండ్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూర్: మండలంలోని బావురావుపేటలో క్రీడాప్రాంగణం కోసం సర్వేనంబర్ 3లో కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ గోవింద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1.04 ఎకరాల భూమి కబ్జాకు గురైందని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బానేశ్, కొరకొప్పుల వంశీగౌడ్, అక్షిత్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీవిద్య స్ఫూర్తిప్రదాత సావిత్రీబాయి పూలే

- జిల్లా వ్యాప్తంగా పూలే జయంతి వేడుకలు



మంచిర్యాలఅర్బన్: సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

బెల్లంపల్లి: అట్టడుగు వర్గాల మహిళలను విద్యవైపు నడిపించిన స్ఫూర్తిప్రదాత సావిత్రీబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సంక్షేమ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, జేవీపీ దాసం అజిత, శ్రీరామ వర్మ, రమేశ్, అర్జున్, రవీందర్, రాజేశ్, రఫీ, రమాదేవి, ప్రేమలత, కౌసర్, హారిక, స్రవంతి, ప్రిన్సిపాల్ అంజయ్య, పీడీ బాబురావు , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సోమయ్య, అధ్యాపకులు కృష్ణవేణి, రాజశేఖరరెడ్డి, కరుణాకర్, గురుపాదం, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలఅర్బన్: జిల్లాలోని పలు పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం దుర్గయ్య, ఉపాధ్యాయులు యోగేశ్వర్, శ్రీనివాస్, వేణుగోపాల్, రేణి రాజయ్య, మహేష్, గోలి మనోహర్, రంగరాణి, భాగ్యలక్ష్మి, శ్రీనివాసవర్మ, నీల్‌కమల్, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి: నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



మంచిర్యాలటౌన్: మహిళా సంఘం ఆధ్వర్యంలో



శ్రీరాంపూర్: ఆర్కే 6 గనిపై ...



భీమారంలో నివాళులర్పిస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పలు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వి. పెంటయ్య, మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ సింగ్, సింగరేణి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు దేవి సత్యం, ఆవునూరి గోపాల్, రాములు పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.సుమతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సునిత, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.పద్మ పాల్గొన్నారు. సావిత్రీబాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అడప సుగుణ, శ్రీదేవి, సరోజ, శీతల్, కార్యదర్శి సరస్వతి, విజయ, స్వర్గ, సరోజ, అనిత, స్రవంతి, శకుంతల, రూప, లావణ్య, హరిత, రషీద పాల్గొన్నారు.

రక్తదానం

జిల్లా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రక్తదానం చేశారు. చిప్పకుర్తి శ్రీనివాస్, జాగిరి రాజేశ్, సల్మాన్ షేక్, బచ్చలి ప్రవీణ్ కుమార్, నితీష్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్కే 6 గనిపై ఉద్యోగులు కేక్ కట్ చేశారు. కర్రె లచ్చన్న, పెట్టం లక్ష్మణ్, కనక స్వామి, ముస్కె సమ్మయ్య, వెంగళ కుమారస్వామి, గోర్ల సంతోశ్, పోశెట్టి, అనిల్‌సింగ్, వెంకటరాజం, ఇప్ప భూమయ్య, కాదాసి రవిందర్, మేడారపు సత్తయ్య, బీరయ్య, సదానందం పాల్గొన్నారు.

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలో మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చెండే సత్యనారాయణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖర్జీభీంపూర్ ఉపసర్పంచ్ లక్ష్మణ్, నాయకులు చంద్రుమేర శ్రీనివాస్, సుధాకర్, భీంరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని రాజీవ్‌చౌక్‌లో బీసీ సాధన సమితి, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ పీఓఎల్ సురేశ్, లెక్చరర్లు పాల్గొన్నారు.

కాసిపేట: నాయకపుగూడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివాసీ నాయక్‌పోడు సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ముల బాపు, బద్ది శ్రీనివాస్, కొమ్ముల రజిత, రెడ్డి లక్ష్మణ్, ఉపాధ్యాయులు నవీన, మంగ నానయ్య, తదితరులు పాల్గొన్నారు. దేవాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, నాయకులు మద్దివేణి చిన్నభీమయ్య, మహేశ్వర్, బాపు, సురేందర్, లక్ష్మణ్ రజిత తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: మండలంలోని బామన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం బుచ్చన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

నస్పూర్: సీతారాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, మండల కార్యదర్శి ఈదునూరి అభినవ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిడివల్లి రాజ్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ రేగల్ల ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలోని కిషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాడి మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో సంఘం అధ్యక్షుడు భరత్‌కుమార్, నాయకులు రమేశ్, గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, వివిధ సంఘాల నాయకులు ఇందయ్య, చంద్రయ్య, విజయ్, జనార్దన్ పాల్గొన్నారు.

చెన్నూర్: పట్టణంలోని పాత తహసీల్ కార్యాలయం ఎదుట టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా, వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు రెవెల్లి మహేశ్, తుమ్మ రమేశ్, జాడి సురేఖ, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు జాడి తిరుపతి, నాయిని సతీశ్ పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు జలంపల్లి తిరుపతి, ప్రధానోపాధ్యాయురాలు సునీత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చెన్నూర్‌రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మంత్రి బాపు సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నగావ్ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో గంగాభవాని, సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో వేడుకలు నిర్వహించారు. గురుకులం ప్రిన్సిపాల్ బాలభాస్కర్, స్థానిక సర్పంచ్ ఆసంపల్లి సువర్ణ రాజమల్లు, ఎంపీటీసీ రామటెంకి లింగస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్మూరి అరవిందర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జన్నారంలో ఉపాధ్యాయులకు సన్మానం



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



భీమిని: కన్నెపల్లిలో మాలీ సంఘం నాయకులు



కాసిపేట: నాయకపుగూడ పాఠశాలలో...



చెన్నూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్



నస్పూర్: నివాళులర్పిస్తున్న విద్యార్థులు



కోటపల్లి: బామన్‌పల్లి పాఠశాలలో..



చెన్నూర్‌లో నివాళులర్పిస్తున్న ఎంపీపీ

బోధనోపకరణాలతో విద్యాభ్యాసం సులభతరం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- జిల్లాలోని పలు పాఠశాలల్లో టీఎల్‌ఎం మేళాలు



నెన్నెల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

నెన్నెల: బోధనోపకరణాలతో విద్యార్థులకు విద్యాభ్యాసం సులభతరంగా ఉంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం మేళాను మంగళవారం ప్రారంభించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపునకు ఇలాంటి మేళాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదవడం, రాయడం, అర్థమెటిక్ అంశాలలో తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా 120 ప్రదర్శనలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎంపీటీసీ తిరుపతి, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, నోడల్ అధికారి లింగయ్య, క్లస్టర్ నోడల్ అధికారి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన టీఎల్‌ఎం మేళాకు విశేష స్పందన లభించింది. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పించే టీఎల్‌ఎం పద్ధతి గురించి, టీఎల్‌ఎం వస్తువులు తీసుకువచ్చి ప్రదర్శించారు. జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ మేళాను ప్రారంభించి మాట్లాడారు. ఉత్తమ టీఎల్‌ఎంలకు బహుమతులు ప్రకటించారు. ఇందులో తెలుగు సబ్జెక్టులో జాజల శ్రీనివాస్, భద్రం, ఆంగ్లంలో రుద్రమదేవి, ప్రభాకర్, గణితంలో రాజశేఖర్, రామరాజు, సైన్స్‌లో తుంగూరి గోపాల్, స్వర్ణలత బహుమతులు గెలుచుకున్నట్లు మండల విద్యాధికారి విజయ్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ వెంకటకిషన్, సర్పంచ్ జక్కు భూమేశ్, ఎంపీటీసీ హరిణి, నోడల్ అధికారి చిన్నయ్య, ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి, హెచ్ఎంలు జనార్దన్, జాడి మురళి పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం మేళాను ఎంపీపీ రొడ్డ లక్ష్మి ప్రారంభించారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంఈఓ దామోదర్, ఎంపీటీసీ అక్కెపల్లి లక్ష్మి, నోడల్ అధికారులు లచ్చయ్య, దామోదర్‌రెడ్డి, లతీఫ్, సీఆర్పీలు ఎం.తిరుపతి, వకులాదేవి, రమేశ్, సీసీఓ రాంబాబు, శ్రీలత పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని ఏహెచ్ఎస్ పాఠశాల వద్ద టీఎల్‌ఎం(బోధన అభ్యసన సామాగ్రి మేళా) నిర్వహించారు. మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి, నోడల్ ఆఫీసర్ అబ్జలుద్దీన్ మేళాను పరిశీలించారు. మండలం నుంచి సుమారు 230 రకాల బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శనకు రాగా 8 జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. ఏహెచ్ఎస్ హెచ్ఎం జ్ఞానేశ్వర్, నీల్వాయి జెడ్పీఎస్ఎస్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి చంద్రయ్య, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యారంగం అభివృద్ధికి కృషి

చెన్నూర్: విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగానే తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ మేళాలకు శ్రీకారం చుట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్ గిల్డా అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బోధనాభ్యాస సామగ్రి మేళాను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్ జాడి సురేఖ, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ వామనమూర్తి, కాంప్లెక్స్ హెచ్ఎంలు కరుణాకర్, లీలారాణి, రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

తాండూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం మేళాను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లోనూ రాజకీయమా?

శ్రీరాంపూర్: నియోజకవర్గంలో కొందరు నాయకులు దేవాలయాలు, దేవుళ్ల పూజలను కూడా రాజకీయం చేస్తున్నారని, అలాంటివారిని దేవుడు క్షమించడని ఎమ్మెల్యే ఎన్.దివాకర్‌రావు పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరాంపూర్ లోగల సింగరేణి స్థలాల్లో ఇళ్ల కట్టుకొని నివాసముంటున్న 120 మందికి మంగళవారం శ్రీరాంపూర్ బస్టాండ్‌లోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పట్టాలు పంపిణీ చేశారు. అయ్యప్ప పూజల కోసం కొందరు దీక్షాపరులు నేతల వద్దకు చందాలకు వెళ్తే 'చందా ఇస్తా కానీ.. ఎమ్మెల్యేను పిలువవద్దు' అంటూ ఆంక్షలు పెడుతూ రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో ఇప్పటికి 1400 మందికి పట్టాలిచ్చామని, ఇంకా 2వేల మందికి ఇవ్వనున్నట్లు తెలిపారు. నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు పూదరి కుమార్, చిడం మహేశ్, గంగ, లక్ష్మి, అన్నపూర్ణ, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మల్లెత్తుల రాజేంద్రపాణి, టీబీజీకేఎస్ నాయకుడు డీ అన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): పంచాయతీ అధికారుల సంఘం క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ భారతీ హోళ్లీకేరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, శిక్షణ కలెక్టర్ గౌతమి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీసీఈవో కె.నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి ఫణీందర్‌రావు, డీఎల్‌పీఓ ప్రభాకర్, మండల పంచాయతీ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీపతి బాపు, కోశాధికారి సఫ్దర్ అలీ, ఇతర మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే

శ్రీరాంపూర్: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6, 9వ వార్డుల్లో మంగళవారం మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల పట్టాలు పొందుతున్న వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు పూదరి కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

'రైతుల సమస్యలు పట్టని ఎమ్మెల్యే'

రామకృష్ణాపూర్: కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ ఏ మాత్రం పట్టించుకోవటం లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్ అన్నారు. మందమర్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో టీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకుల ఆగడాలు శృతిమించిపోయాయన్నారు. ఇసుక, భూకబ్జాలే కాకుండా చివరికి సింగరేణి క్వార్టర్లను వదలడం లేదన్నారు. సమావేశంలో నాయకులు నరేష్, గద్దం శ్రీనివాస్, దీక్షితులు, సురేందర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

పాతమంచిర్యాల: గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లలో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని కమిటీ సభ్యుడు భీమన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమకు 5నెలల వేతనాలు, 6నెలల ఏరియర్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి ఈ నెల10 లోగా చెల్లించాలని, లేని పక్షంలో ఈ నెల 11 నుంచి సమ్మె చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ అభ్యర్థులకు అభినందన

మంచిర్యాలటౌన్: పట్టణంలోని కాలేజీరోడ్డులో గల ఏకలవ్య ఆశ్రమంలో 65 మంది ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఇచ్చిన ఈవెంట్లలో 56 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఉచిత శిక్షణ అందిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆయా అభ్యర్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. త్వరలో జరిగే మెయిన్స్ పరీక్షకు సైతం శిక్షణ అందిస్తామన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

మంచిర్యాలఅర్బన్: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్తి సత్తయ్య, బన్న రవీందర్ అన్నారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవోకు సంబంధించి బ్లాక్ చేసిన జిల్లాలను ఓపెన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, గౌరవ అధ్యక్షుడు మురళీమోహన్, ఆర్థిక కార్యదర్శి కొప్పుల తిరుపతి, జిల్లా కార్యదర్శులు సారంగపాణి, వెంకటేశ్వర్‌రావు, సెక్టోరియల్ అధికారి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

భీమిని: కన్నెపల్లి మండలంలోని నాయకునిపేట గ్రామానికి చెందిన రుక్మాబాయికి మంగళవారం జెడ్పీటీసీ సత్యనారాయణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి ఉపసర్పంచ్ గడ్డల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అందె మంగ

పాత మంచిర్యాల: దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ప్రిన్సిపాల్స్ కవిత, రేష్మా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం



హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి: సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ద్వారక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, పూలే అవార్డు గ్రహీత జయప్రదను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో హారతి ఉత్సవం



హారతి ఉత్సవంలో గౌడ కులస్తులు

చెన్నూర్: పట్టణంలోని గోదావరినది పరీవాహక ప్రాంతంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం గౌడకులస్తులు హారతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏటా మార్గశిర మాసంలో కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సర్వాయిపాపన్న, ముత్యాల శ్రీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్, సత్యనారాయణ, రాజగౌడ్ పాల్గొన్నారు.

పోడియం అందజేత

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మహిళా తరంగిణి (మమత) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలకు మంగళవారం రూ.6500ల విలువ గల పోడియంను అందించారు. మమత అధ్యక్షురాలు చందూరి సునిత, సలహాదారు చిదానందకుమారి, జ్యోత్స్న, చంద్రదత్, పాల్గొన్నారు.